# భారతీయ ప్రమాణముల బ్యూరో

## హైదరాబాద్  శాఖా కార్యాలయం

1.హాల్‌మార్కింగ్ ఛార్జీలు ఆభరణాల బరువు పై ఆధారపడి ఉన్నాయా?

జ) హాల్‌మార్కింగ్ ఛార్జీలు ఒక ఆర్టికల్ కి (ఒక్కో ఆభరణానికి) వర్తిస్తాయి మరియు హాల్‌మార్కింగ్ చార్జీలు ఆభరణాల బరువుపై ఆధారపడి వుండవు. ఆర్టికల్ యొక్క బరువుతో సంబంధం లేకుండా ప్రతి ఆర్టికల్ కి ఒకే విధమైన హాల్‌మార్కింగ్ ఛార్జీలు చెల్లించబడతాయి.

2. జంటగా ఉన్నా ఆభరణాలు రెండింటి పై హాల్‌మార్కింగ్ అవసరమా?

జ) జతలోని ప్రతి ఆభరణం పై హాల్‌మార్క్ ఉండాలి. కస్టమర్ ప్రతి ఆభరణంలో హాల్‌మార్కింగ్ మరియు ప్యూరిటీ/ఫైన్ నెస్స్ వివరాల కోసం చూడాలి.

3.  ఆభరణాలలో వేరు చేయగలిగిన భాగాల పై హాల్‌మార్క్ ఉండటం అవసరమా?

జ) ఆభరణంలో వేరు చేయగలిగిన ప్రతి భాగానికి హాల్‌మార్క్ ఉండాలి. వేరు చేయగలిగిన ప్రతీ భాగాల పై  వినియోగదారుడు హాల్‌మార్కింగ్ మరియు ప్యూరిటీ/ ఫైన్ నెస్స్ వివరాల కోసం చూడాలి.

4. జ్యువెలర్ / రిటైలర్ నుండి హాల్‌మార్క్ చేసిన ఆభరణాలు యొక్క ప్రామాణికమైన బిల్లులు / ఇన్‌వాయిస్  తీసుకోవడం అవసరమా?

జ) అవును, జ్యువెలర్ / రిటైలర్ నుండి హాల్‌మార్క్ చేసిన  ఆభరణాలు యొక్క ప్రామాణికమైన బిల్లులు/ ఇన్‌వాయిస్ తీసుకోవడం అవసరం. ఏదైనా వివాదం / దుర్వినియోగం / ఫిర్యాదుల పరిష్కారానికి ఇది  ఉపయోగపడుతుంది.

5.జ్యువెలర్/ రిటైలర్ జారీ చేసిన బిల్లు / ఇన్వాయిస్‌లో హాల్‌మార్క్ చేసిన ఆభరణాలు యొక్క వివరాలు ఉండాల్సిన అవసరం ఉందా?

జ) అవును,జ్యువెలర్ /రిటైలర్  జారీ చేసిన బిల్లు / ఇన్వాయిస్‌లో హాల్‌మార్క్ చేసిన  ఆభరణాలు యొక్క వివరాలు ఉండాలి.

6. కొనుగోలుదారుకు జారీ చేసిన బిల్లులో జ్యువెలర్ పేర్కొనవలసిన వివరాలు ఏమిటి?

జ) ప్రతి ఆర్టికల్ యొక్క వివరణ, విలువైన లోహం యొక్క నికర బరువు, క్యారెట్ మరియు ఫైన్ నెస్స్ యొక్క స్వచ్ఛత మరియు హాల్‌మార్కింగ్ ఛార్జీలు బిల్లులో లేదా హాల్‌మార్క్ చేసిన  ఆభరణాలు అమ్మకం ఇన్‌వాయిస్‌లో పేర్కొనాలి.BIS చే గుర్తించబడిన హాల్‌మార్కింగ్ సెంటర్లులో వినియోగదారుడు ఎదైన హాల్‌మార్క్డ్ ఆభరణం యొక్క స్వచ్ఛతను పరీక్షించు కోవచ్చును. BIS చే గుర్తించబడిన హాల్‌మార్కింగ్ సెంటర్ జాబితా (www.bis.gov.in) వెబ్‌సైట్‌లో చిరునామా మరియు సంప్రదింపు వివరాలతో అందుబాటులో ఉంది.

7.ఒక ఆర్టిసన్ లేదా సామాన్యుడు ఆభరణాల హాల్ మార్కింగ్ కోసం నేరుగా హాల్‌మార్కింగ్ సెంటర్‌ను సంప్రదించగలరా?

జ) లేదు, BIS రిజిస్టర్డ్ జ్యువెలర్స్ మాత్రమే ఆభరణాల హాల్ మార్కింగ్ కోసం హాల్‌మార్కింగ్ సెంటర్‌ను సంప్రదించగలరు.

8. ఆభరణాల దుకాణంలో ఏమి చూడాలి?

జ) అమ్మకపు అవుట్లెట్ వెలుపల, రిజిస్టర్డ్ జ్యువెలర్ "హాల్‌మార్క్డ్ ఆభరణాలు అమ్మకానికి అందుబాటులో ఉన్నాయి" అనే పదాలతో BIS లోగోను ప్రదర్శించాలి .BIS జారీ చేసిన రిజిస్ట్రేషన్ సర్టిఫికేట్ ఆభరణాల దుకాణంలో ప్రదర్శించాలి. హాల్‌మార్క్ చేసిన ఆభరణాలలో కస్టమర్‌కు హాల్‌మార్క్ చూపించడానికి కనిష్ట 10X మాగ్నిఫికేషన్ గ్లాస్ జ్యువెలర్ వద్ద ఉండాలి మరియు క్యారేటేజ్ తో ఫైన్ నెస్స్ సంబంధం ప్రదర్శించాలి.

9. హాల్‌మార్కింగ్‌పై సాధారణ వ్యక్తికి సమాచారం ఎక్కడ లభిస్తుంది?

జ) హాల్‌మార్కింగ్‌కు సంబంధించిన మొత్తం సమాచారం హాల్‌మార్కింగ్ విభాగం కింద BIS వెబ్‌సైట్ (www.bis.gov.in) లో అందించబడింది. ఈ సమాచారంలో హాల్‌మార్కింగ్, జ్యువెలర్స్ మరియు హాల్‌మార్కింగ్ సెంటర్‌కు సంబంధించిన విధానం, దరఖాస్తు ఫారాలతో సహా అన్ని ఫారమ్‌లు, రిజిస్టర్డ్ జ్యువెలర్స్ మరియు హాల్‌మార్కింగ్ కేంద్రాల జాబితా మొదలైనవి ఉన్నాయి.

10. తమ దగ్గర వున్నా పాత బంగారు ఆభరణాన్ని వినియోగదారులు తమకు తామే హాల్‌మార్కింగ్ చేయించుకోవచ్చా?

జ) లేదు

11. హాల్‌మార్క్ ఛార్జీలలో తయారీ ఛార్జీలు మరియు వ్యర్థ ఛార్జీలు ఉన్నాయా?

జ) లేవు.

12. బంగారు ఆభరణాలు/కళాఖండాల హాల్‌మార్కింగ్ కోసం అనుమతించబడిన గ్రేడ్‌లు ఏమిటి?

జ) IS 1417: 2016 ప్రకారం 14, 18, 20, 22, 23 మరియు 24 క్యారెట్ల బంగారు ఆభరణాలు/కళాఖండాలను హాల్‌మార్క్ చేసి విక్రయించడానికి అనుమతిస్తుంది.

13. హాల్‌మార్కింగ్ పథకాన్ని ప్రారంభించడం వెనుక ఉన్న లక్ష్యాలు ఏమిటి?

జ) క్రమరహిత బంగారం లేదా వెండి నాణ్యత కారణంగా నష్టపోతున్న వినియోగదారులను రక్షించడానికి, భారతదేశాన్ని ప్రపంచంలో ప్రముఖ బంగారు మార్కెట్ కేంద్రంగా అభివృద్ధి చేయడానికి మరియు ఎగుమతి పోటీతత్వాన్ని పెంచడానికి.

14. వినియోగదారులకు కలిగే ప్రయోజనాలు ఏమిటి?

జ) వినియోగదారుడు ఇచ్చిన ధరకు బంగారం లేదా వెండి యొక్క స్వచ్ఛతను పొందుతారని మూడవ పార్టీ హామీ మరియు సంతృప్తిని ఇస్తుంది.

15. బంగారు ఆభరణాన్ని హాల్‌మార్క్ చేయడానికి ఎంత ఖర్చవుతుంది?

జ) కింది హాల్‌మార్కింగ్ ఛార్జీలు వర్తిస్తాయి:

»రూ .35 / - ఒక ఆర్టికల్ కి. (పన్ను అదనం)

16. వెండి ఆభరణాన్ని హాల్‌మార్క్ చేయడానికి ఎంత ఖర్చవుతుంది?

జ) కింది హాల్‌మార్కింగ్ ఛార్జీలు వర్తిస్తాయి.

»రూ .25 / - ఒక ఆర్టికల్ కి. (పన్ను అదనం)

17. మా ప్రాంతంలో BIS రిజిస్టర్డ్ జ్యువెలర్స్ జాబితాను నేను ఎక్కడ పొందగలను?

జ) BIS రిజిస్టర్డ్ జ్యువెలర్స్ జాబితా BIS వెబ్‌సైట్‌లో అందుబాటులో ఉంది మరియు లింక్‌ను అనుసరించడం ద్వారా యాక్సెస్ చేయవచ్చు(https://bis.gov.in/index.php/hallmarking-overview/jewellers-registration-scheme/list-of-licensed jewellers/).

18. BIS గుర్తించబడిన అస్సేయింగ్ మరియు హాల్‌మార్కింగ్ కేంద్రాల జాబితాను నేను ఎక్కడ పొందగలను?

జ) BIS గుర్తించబడిన అస్సేయింగ్ మరియు హాల్‌మార్కింగ్ కేంద్రాల జాబితా BIS వెబ్‌సైట్‌లో అందుబాటులో ఉంది మరియు లింక్‌ను అనుసరించడం ద్వారా యాక్సెస్ చేయవచ్చు(https://bis.gov.in/index.php/hallmarking- overview/hallmarking-centre/list-of-hallmarking-centres/).

19. సామాన్యులకు హాల్‌మార్క్ చేయబడ్డ ఆభరణాల స్వచ్ఛత కోసం హాల్‌మార్కింగ్ సెంటర్ నుండి పరీక్షించడం సాధ్యమేనా?

జ) అవును,పరీక్ష ఛార్జీలు రూ.200/- చెల్లించిన తరువాత BIS గుర్తించబడిన హాల్‌మార్కింగ్ సెంటర్లలో ప్యూరిటీ/ఫైన్ నెస్స్ టెస్ట్ చేయించవచ్చు. BIS గుర్తించబడిన A & H సెంటర్ జాబితా BIS వెబ్‌సైట్ (www.bis.gov.in)లో లభిస్తుంది.